

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 31 | జూలై | 2025 | పేజీలు : 19




## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రేస్ ది నాటకమే**

**మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు**

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, జులై 30,మేజర్ న్యూస్ (సూర్య) : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి శ్రేణులు సత్తాచాటి అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు పిలుపునిచ్చారు. బుధవారం మహబూబాబాద్ లో పర్యటించారు. ఆయనరాకతో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక వీఆర్ఎన్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం ఓట్ల కోసం రాజకీయాలు చేస్తోందని మిగతా 2లో..



- మీనాక్షి నటరాజన్ పర్యటన ఆగస్టు 5,6 తేదిల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో
- రాహుల్ గాంధీ కోర్ టీమ్ లో కీలకమైన నాయకురాలిగా ఉన్న మీనాక్షి నటరాజన్
- పాదయాత్రలో పాల్గొనున్న పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్
- పాదయాత్ర, శ్రమదానంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ నాయకుల ప్రణాళికలు

## పాదయాత్ర...!

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 30, మేజర్ న్యూస్: రాహుల్ గాంధీ కోర్ టీమ్ లో కీలకమై నాయకురాలిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆగస్టు 5 , 6 వ తేదిల్లో ఉమ్మడి జిల్లాలోని వర్ధన్న పేట నియోజకవర్గంలో పర్యటించనున్నారు. కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడమే లక్ష్యం గా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ వర్ధన్న పేట నియోజకవర్గంలో పర్యటన చేయ నున్నారు. ఈ నేపథ్యంలో ఆమె దృష్టిలో పడేందుకు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారితో పాటు స్థానిక ఎన్నికల బరిలో మిగతా 2లో..




### సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యేలు కడియం, నాయిని, రేవూరి, నాగరాజు

కాజీపేట దర్గా ఉత్సవాలకు రావాల్సిందిగా కోరిన దర్గా పీఠాధిపతి, ఎమ్మెల్యేలు

పోలీస్ డ్యూటీ మీట్ కు

### సర్వం సిద్ధం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్









# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే



మొదటి పేజీ తరువాయి..

విమర్శించారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్న సైనికుల త్యాగాలను సైతం కాంగ్రెస్ నాయకులు అవమానిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడంలో విఫలమైందని, యూరియా అందజేయటంలో అబద్దాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటక మాడుతుందని దీని ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు 42 శాతం బీసీ రిజర్వేషన్లు పూర్తిగా వారికే చెందాలని 10 శాతం ముస్లింలకు ఇస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని, దక్షిణ తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పూర్తి బలం పుంజుకుంటుందని బిజెపిని అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు కంకణ బద్ధులై పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వివిధ మండలాల నుండి బిజెపిలో భారీ సంఖ్యలో చేరారు. ఈ కార్యక్రమం లో పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మార్తినేని ధర్మారావు రాష్ట్ర నాయకులు ప్రేమేందర్ రెడ్డి , మహబూబాద్ మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ జిల్లా అధ్యక్షులు వల్ల వెంకటేశ్వర్లు మాజీ అధ్యక్షులు రామచంద్రరావు, రాష్ట్ర నాయకులు శ్యాంసుందర్ శర్మ, యాప సీతయ్య, వైవెంకటేశ్వర్ రావు, అశోక్, బోనగిరి గంగాధర్, వివిధ మండలాలలోని బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యేలు

### కడియం, నాయిని, రేవూరి, నాగరాజు

### కాజీపేట దర్గా ఉత్సవాలకు రావాల్సిందిగా కోరిన దర్గా పీఠాధిపతి, ఎమ్మెల్యేలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 30, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి కాజీపేట ఉర్సు ఉత్సవాల సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , నాయిని రాజేందర్ రెడ్డి , రేవూరి ప్రకాష్ రెడ్డి , కె.ఆర్ నాగరాజు, కాజీపేట దర్గా పీఠాధిపతి కుసూర్ పాషా తో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# పాదయాత్ర...!

మొదటి పేజీ తరువాయి..

నిలువాలనుకుం టున్న నాయకులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మీనాక్షి నటరాజన్ పర్యటన తమ రాజకీయ భవిష్యత్ కు బాటలు వేయాలని కోరుకుంటున్నారు

### దిశా నిర్దేశం చేయడమే లక్ష్యంగా....

ఆగస్టు 5.6 తేదిల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో మీనాక్షి నటరాజన్ పర్యటించనున్నారు. మీనాక్షి నటరాజన్ చేయనున్న పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాల్లో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొననున్నారు. మీనాక్షి నటరాజన్ ఇదే నియోజకవర్గంలో 5వ తేది రాత్రి బస చేయనున్నారు. 6న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో మీనాక్షి నట రాజన్ పాల్గొనను న్నారు. అనంతరం ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ నేత లు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించి మీనా క్షి నటరాజన్ దిశా నిర్దేశం చేయనున్నారు. ప్రధానంగా జై భీమ్ , జై బాపు, జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇప్పటికే మీనాక్షి కృషి చేస్తున్నారు.

### దృష్టి లో పడేందుకు....

వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ పర్యటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్దంగా



ఉన్న నాయకులు, కార్యకర్తలు, పార్టీ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పదవులు ఆశిస్తున్న వారు ఆమె దృష్టిలో పడేందుకు సిద్దం అవుతున్నారు. సర్పంచ్, ఎంపి టిసిలు, జెడ్పీటీసీలు, చైర్మన్ పదవులు కోరుకుంటున్న వారి ఆమె దృష్టిలో పడేందుకు గట్టి ప్రయ త్నాలు చేసుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లో పదవులు దక్కించుకునేందుకు ఎవరి పాట్లు వారు పడుతున్నారు. ఇక మండల కాంగ్రెస్ అధ్యక్ష పదువులు, జిల్లా కాంగ్రెస్ పదవి రేసులో ఉన్న వారు సైతం ఈ పర్యటనను సద్వినియోగం చేసుకునేందుకు తమ ప్రయత్నాలు సిద్దం చేసుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 30,మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, వివిధ మండలాల ఎం పి డి ఓ లు, పి డి హౌసింగ్, ఏ ఇ లు, మునిసిపల్ కమిషనర్ ₹ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వము వహించ రాదని, క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశంతో పని చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరు అయి సాంక్షన్ ఉత్తర్వులు యిచ్చిన ఇండ్లలో లబ్దిదారులు త్వరగా మార్కింగ్ చేసుకొని బేస్ మెంట్ స్టార్ట్ చేసి పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్దిదారుల నుండి లిఖిత పూర్వకంగా తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా





ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ పెండింగ్ ఉన్నవో, స్థానిక శాసనసభ్యులు, కమిటీ సభ్యుల తో మాట్లాడి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ లు గ్రామ పంచాయతీలలో సిబ్బందితో డ్రై డే యాక్టివిటీస్, రోజు వారీగా సమీక్షలు నిర్వహించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా చూడాలని, కలెక్టర్ అన్నారు.ఎం.పి.డి.ఓ లు, స్థానిక తహసిల్దార్ లు స్థానిక హాస్టళ్ళను, పాటశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వంట వండే విధానంపై, చుట్టూ పరిసరాల పరిశుభ్రతపై, విద్యార్థుల ఆరోగ్య పరిస్తితులపై అభ్యసన సామర్థ్యాలపై ఒకటికి రెండు సార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రత్యేక అధికారులకు నివేదికలు పంపలన్నారు. విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని సంసిద్దంగా ఉండాలిజిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు, సమన్వయంతో ముందు జాగ్రత్త చర్య లు చేపట్టాలని అందుకు సంబందించిన ప్రణాళికలతో సంసిద్దంగా ఉండాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్.పి.సీ ఈ ఓ పురుషోత్తం, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, హౌసింగ్ డి.ఈ, ఎ.ఈ లు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో

# గ్రామదేవతలకు పూజలు



గణపురం జులై 30 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం బుధవారం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు రౌతు కిషోర్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు సమయ పాలన పాటించాలి

## మండల ప్రత్యేకాధికారి వై విజయకుమార్



మల్హార్, జూలై 30 మేజర్ న్యూస్ సూర్య : సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సమయ పాలన పాటించాలని మండల ప్రత్యేకాధికారి వై విజయకుమార్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రత్యేక అధికారి సందర్శించారు. పిహెచ్సి లో రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో గల వివిధ రికార్డులు పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఉన్నారు.

# మడిపల్లి చెరువు మరమ్మతు పనుల ప్రారంభోత్సవం

## పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని మడిపల్లి గ్రామం చెరువు మరమ్మతు పనులను ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తమ స్వంత ఖర్చుతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మడిపల్లి చెరువు గండిని పూడ్చడం జరుగుతుందన్నారు.గత కొద్ది రోజుల నుండి చెరువు గండ్లు పడిన కారణంగా సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యకు పరిష్కారం, చేయాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గ్రామంలోని 'ఉప్పరివాని కుంట' చెరువుకు రెండు ప్రదేశాల్లో గండ్లు పడటంతో చెరువులో నిల్వ ఉన్న నీరు వృథా అయిపోవడం మూలంగా. దీంతో పంటలు నష్టపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో. సమస్యపై వెంటనే స్పందించి మడిపెల్లి గ్రామానికి స్వయంగా వచ్చి పరిస్థితిని పరిశీలించారు.రైతుల బాధలు నాకు బాగా తెలుసు అని ప్రభుత్వం సహాయం ఆలస్యం అయితే, నా స్వంత ఖర్చుతో అయి





నా ఈ చెరువును మరమ్మతు చేయిస్తాను అని ఎమ్మెల్యే రైతులకు హామీఇచ్చారు. ఇలా చేయడం ఒక ప్రజా నాయకురాలిగా నా బాధ్యత అని పేర్కొన్నారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రజల పట్ల నిజమైన నాయకత్వం ఎలా ఉండాలో నిరూపించడానికి సొంత ఖర్చులతో పనులు ప్రారంభించడం ఇదే నిలువెత్తు నిదర్శనం అన్నారు. నియోజకవర్గ రైతుల యొక్క శ్రేయస్ కోసం నిరంతరం కృషి చేసే నాయకురాలు మన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం రైతును రాజును చేయాలని ఆలోచనతోనే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కావున ఇది ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని ఆమె తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులను అధిక మెజార్టీతో గ్రామాలలో గెలిపించి కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎస్ను జి ఉపేందర్ ప్రజాప్రతినిధులు, పార్టీ బ్లాక్ మండల నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులతో కలెక్టర్ సమావేశం

గీసుగొండ జులై 30 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన బుధవారం 163 గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ఏర్పాటులో భూమి కోల్పోయిన గీసుకొండ మండలం మనుగొండ గ్రామ రైతులు, సంగెం మండలం సంగెం గ్రామ భూ నిర్వాసితులకు అవార్డ్ పాస్ చేసేందుకు ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది.ఈ ఆర్బిట్రేషన్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్లు రియాజుద్దీన్, రాజ్ కుమార్, నేషన్ హైవే సైట్ ఇంజినీర్ ఈశ్వర్ రైతులు పాల్గొన్నారు.



# శిఖర ప్రతిష్టకు ముస్తాబైన శివాలయం

తొర్రూరు జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య) : డివిజన్ కేంద్రంలో కంటాయపాలెం రోడ్డుకు ఉన్న ఓంకారేశ్వర నిలయ ప్రాంగణం (పాటి మీద) ఎన్నో ఏళ్లుగా నెలకొని ఉన్న శ్రీ పార్వతి రామలింగే శ్వర స్వామి శివాలయం నూతన శిఖర ప్రతిష్ట మహోత్సవము ను భక్తుల దాతల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు శివ తెలిపారు బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు బుధవారం రోజున ఉదయం 8 గం.లకు వరంగల్ జిల్లా కేంద్రంలో ఉన్న భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆగమ సామ్రాట్ బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు నేతృత్వంలో ఈ ప్రతిష్ట మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనము , మాత్రుక పుజానాం , నవగ్రహ ఆరాధన మహా మృత్యుంజయ హవనం , రుద్ర హోమము, అఘోర హోమము, శాంతిహోమము ,మహా పూర్ణాహుతి, శిఖరాభిషేకము, ఆశీర్వచనము, తదితర పూజా కార్యక్రమాలు ప్రసాద వితరణ జరుగుతాయని చెప్పారు.అనంతరం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ దాతలు పత్తి సమ్మయ్య, పత్తి చిలకమ్మా లు శివ



తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహాదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.



## గొర్రెల్లో నీలి నాలుక వ్యాధి రాకుండా టీకాలు వేయించాలి

### జిల్లా కలెక్టర్ - డా.సత్య శారద

గీసుగొండ జులై 30 మేజర్ న్యూస్ (సూర్య)వర్షాకాలంలో జీవాలకు నీలి నాలుక (బ్లూ టంగ్) లేదా మూతి వాపు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎం.బాలకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని వంచనగిరి గ్రామంలో గొర్రెలకు,మేకలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్యశారద,జిల్లా పశుసం వర్ధక అధికారి డాక్టర్ ఎం.బాలకృష్ణ సందర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలం వలన గొర్రెలు, మేకలు ఈ వ్యాధికి గురవుతాయని,అందుకే ముందస్తుగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 29 జూలై నుండి ఆగస్టు8 వరకు టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు.కార్యక్రమంలో భాగంగా 550 గొర్రెలు,30 మేకలకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొమ్మాల పశువైద్యాధికారి డాక్టర్ గైన.శ్రీనివాస్,వంచనగిరి జేవివో కవి కుమార్,రామ్మోహన్,సుధీర్ గోపాలమిత్ర రైతులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలి

### పామాయిల్ పంటసాగు పై అవగాహన కల్పించాలి

### కె.ఎన్.బయో సైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీ సందర్శన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జులై 30 (మేజర్ న్యూస్): పామాయిల్ సాగు చేసే రైతులకు నాణ్యమైన మొక్కలు అందించాలని పామాయిల్ కంపెనీ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. బుదవారం వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ దగ్గరలోని కె.ఎన్. బయోసైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ విస్తీర్ణం ఎన్ని ఎకరాలు? నర్సరీలో ఎన్ని మొక్కలు పెంచారు? ఎన్ని నాటుకోవడానికి సిద్ధంగా





ఉన్నాయి? ఈ సంవత్సరం రైతులకు నాణ్యమైన మొక్కలు ఉన్నాయా, తదితర విషయాలపై జిల్లా ఉద్యాన అధికారి సంజీవరావును అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం రైతులకు నర్సరీలో ఒక సంవత్సరం వయస్సు మొక్కలను పెంచి ఇవ్వగా, ఇంకా 1,17,000 మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఒక మొక్క 1.2 మీటర్ ఎత్తులో, 12 ఆకులు కలిగి నాణ్యమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ ఎకరాల్లో నాటించాలని ఉద్యాన అధికారులకు ఆదేశించారు. నర్సరీ నిబంధనల మేరకు నాణ్యమైన మొక్కలను రైతులకు సకాలంలో అందించాలని, నర్సరీ నిర్వాహకులకు, నర్సరీ కంపెనీ వారికి కలెక్టర్ ఆదేశించారు. అన్ని రికార్డులు సిద్ధంగా ఉంచాలని నర్సరీ ఇంచార్జీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ ఇంచార్జీ ఉద్యాన అధికారి జే. శ్రీకాంత్, నర్సరీ నిర్వాహకుడు కర్ణాకర్, ములుగు, వెంకటాపూర్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్ ఎగ్జిక్యూటివ్ నవీన్ నాయక్, జైన్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు

### స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌లకు స్పెషల్ యాక్షన్ ప్లాన్

### కెరీర్ కౌన్సిలింగ్ పైన స్పెషల్ ఫోకస్

### సీజనల్ వ్యాధుల నేపథ్యంలో సెలవులు ఇవ్వద్దు

### ఒకే రోజు ఐదు మంది సిబ్బందికి సెలవు ఇచ్చిన మెడికల్ ఆఫీసర్ కి మెమో

### ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవాలు జరగాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

చిల్పూర్, జూలై 30, మేజర్ న్యూస్ సూర్య: కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన, అధిక ధరలకు యూరియాను అమ్మిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ చిల్పూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా చిన్న పెండ్యాలలో పలు ఫర్టిలైజర్ షాపులను సందర్శించి యూరియా స్టాక్ ను పరిశీలించారు. రోజు వారీగా స్టాకు వివరాలు బోర్డుపైన ప్రదర్శించాలన్నారు.జిల్లాలో ఎరువుల కొరతలేదని, ఎవరైనా కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు విధిగా తమ స్టాక్ బోర్డును అందరికి కనపడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎరువుల కొరత ఎవ్వరు సృష్టించకుండా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ కి వెళ్లిన కలెక్టర్మెనూ ప్రకారం వంటలు చేసారా లేదా అని అడిగి తెలుసు కున్నారు. 10 వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ముందుగా మధ్యాహ్నం భోజన గురించి విద్యార్థులను అడుగుతూ మెనూ ప్రకారం పెడుతున్నారా, ఏమైనా ఇబ్బంది ఉందా, అందరూ బాగా తింటున్నారా ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి అని విద్యార్థులను అడిగారు. అందుకు విద్యార్థులు బదులిస్తూ మెను ప్రకారం భోజనం పెడుతున్నారని, పరిశుభ్రంగానే వండుతున్నారని,. రుచికరంగానే ఉంటుందని తెలిపారు.అందరూ బాగా తినాలని,బాగా చదవాలని, ఏదైనా సబ్జెక్టులో ఇబ్బంది కలిగితే వెంటనే సంబంధిత ఉపాధ్యాయ దగ్గరికి వెళ్లి మరొకసారి ఆ చాప్టర్ ని ఒకటికి రెండుసార్లు చెప్పించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వాళ్లు ఏ సబ్జెక్టులైతే వీక్ గా ఉంటారో ఆ సబ్జెక్టు పైన అదనపు తరగతులను నిర్వహించాలన్నారు.పదవ తరగతి పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకోసం ఇప్పటి నుండే ఒక కార్యచరణ రూపొందించుకోవాలన్నారు . ఓపీ, సిబ్బంది అటెండెన్స్ తదితర రిజిస్టర్ లను, మందుల నిలవలను, ఆసుపత్రి లో వైద్యం పొందుతున్న పేషంట్ లను పరిశీలించారు. మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా, పరీక్ష లు పెరగాలని, వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. అత్యవసరం ఉంటేనే సిబ్బంది కి సెలవు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఒకేరోజు 5గురి సిబ్బందికి సెలవులు మంజూరు చేసిన మెడికల్ ఆఫీసర్ మీద కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే ఆ అధికారికి మెమో ఇవ్వాలని డీఎంహెచ్ఓ ని ఆదేశించారు. టీబి స్క్రీనింగ్ బాగా జరుగుతుందని, ఇంకా ఎక్కువ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలన్నారు



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇసుక, మొరం ఎక్కడి నుండి తీసుకొస్తున్నారు, ఏమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు . మేస్త్రి లతో పంచాయతీ సెక్రటరీలు సమావేశాన్ని ఏర్పరచుకొని త్వరగా నిర్మాణాల ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. దశలవారీగా పూర్తి అవుతున్న నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని, లబ్ధిదారులకు త్వరగా నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. రాజవరం లోని ప్రైమరి పాఠశాలను, ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. అంగన్వాడిలో మీరేం నేర్చుకున్నారో చెప్పండి అని చిన్నారులను అడిగి తెలుసుకొని డ్రాయింగ్ వేస్తున్న పిల్లలను పరిశీలించారు. కార్యక్రమం లో వ్యవసాయ, విద్య, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.





# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరిక

### ఎరువుల దుకాణాలు, తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

చిట్యాల, జులై 30 మేజర్ న్యూస్: రైతులకు అందుబాటులో లేకుండా యూరియా ను కొరత సృష్టిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. బుధవారం చిట్యాల మండలంలో విస్తృతంగా పర్యటించి సహకార సంఘ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఎరువుల దుకాణాలు, పశువుల ఆసుపత్రి, వడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ చిట్యాల మండలంలో సహకార సంఘాలు ద్వారా రైతులకు ఎరువులు విక్రయాలు చేయడానికి అవకాశం లేనందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మండలంలో యూరియా కొరత ఉందని మంగళవారం జరిగిన సమావేశంలో ఎందుకు చెప్పలేక పోయారని ఏఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కావాలంటే ఆర్గానిక్ ఎరువులు కొనాలని ఆంక్షలు పెడితే సహించొద్దని పోలీసు కేసులు నమోదు చేయాలని, ఇలాంటి చర్యలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. ఓడిసిఎంఎస్, ఆగ్రోస్, గ్రోమోర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల దుకాణ దారులు నిబంధనలు పాటించాలని అన్నారు. స్టాకు రిజిస్టర్లు, కొనుగోలు చేసిన రైతులకు ఇస్తున్న రసీదులు పరిశీలించారు. ఎరువుల స్టాకు వివ్వరాల బోర్డులు, ధరలు పట్టికను పరిశీలించారు. పట్టా లేని రైతులకు ఆధార్ ఆధారంగా అవసరం మేరకు యూరియా ఇవ్వాలని సూచించారు. ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని. ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ చేసినా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. రైతుకు అవసరం మేర ఎంత ఎరు వులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. రైతు సమస్యను ఫిర్యాదు చేసేం దుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు.



టాస్క్ ఫోర్స్ అధికారులు నిరంతరం ఎరువులు విత్తన దుకాణా లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎరువుల ఎంత మేర పంట లకు వినియో గిం చాలో వ్యవసాయ అధికా రులు రైతులకు అవగాహన కల్పిం చాలని తెలిపారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యా లయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తుల ప్రగతిని సమీక్షిం చి, విచారణ ప్రక్రి యను వేగవం తం చేయాలని తహసీల్దార్ను ఆదేశించారు. అనంతరం రికార్డు గదిని పరిశీ లించిన కలెక్టర్, భద్రతా ప్ర మాణాలు పాటించాలని సూచించారు. కార్యాలయంలో సీజ్ చేసిన ఇసుక నిల్వలను పరిశీలించిన ఆయన, వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం ద్వారా విక్రయించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అధికారులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు



తీసుకుంటున్న చర్యలను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చిట్యాల పశువుల ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వాక్సిన్ నిల్వలు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పశువులకు అందించాల్సిన టీకాలు (వాక్సిన్లు) సమయానికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్, రక్త పరీక్ష గది, ఓపి రిజిస్టర్ లను పరిశీలించారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఎంతమంది వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో సహకార అధికారి వాలియా నాయక్, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి, ఆర్డిఓ రవి, వ్యవసాయ శాఖ ఎడిఎ రమేష్, ఏవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, పీఏసీఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్, పిఎసిఎస్ సీఈవో మొగిలి తదితరులు పాల్గొన్నారు.





# సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు, సూర్య ప్రతినిధి జులై 30 (మేజర్ న్యూస్): జిల్లాలోని వివిధ కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని బండారుపల్లి కూడలి, గట్టమ్మ, జంగాలపల్లి కూడలీలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించి సంబంధిత అధికారులకు వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి కూడలిలో ‘ఐ





ఔౖఢ ఖ్ఖౖఫ్ఖ‘ అనే సుందరీకరణను, గట్టమ్మ వద్ద సమ్మక్క సారక్క జాతర, రామప్పల ప్రాశస్త్యం తెలియజేయు సుందరీకరణ పనులను, నార్లపూర్ బయ్యక్కపేట కూడలినందు కుంకుమ భరణి అంశాన్ని అలాగే తాడ్వాయి కూడలినందు ఆదివాసీలు బాణం సంధిస్తున్నట్టు ఉండాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఈఈ పిఆర్ అజయ్ కుమార్, డిఈ ధర్మేందర్, తదితరులు ఉన్నారు.



# కలెక్టర్ ను కలిసిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్

వరంగల్ , జూలై 30, మేజర్ న్యూస్ సూర్య: స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యపాల్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపారు.

# మాహా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు



## పోలీస్ డ్యూటీ మీట్ కు సర్వం సిద్ధం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 30, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామునూర్ పిటిసి వేదికగా గురువారం (నేటి) నుండి మూడు రోజులపాటు జరగనున్న తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 20 25 నిర్వహణకు సర్వం సిద్ధమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. డ్యూటీ మీట్ ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణ, ఇక్కడికి వచ్చిన అతిధులకు వసతి భోజన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## నేడు పౌర హక్కుల పై అవ గాహన సమావేశం

చిట్యాల, జులై 30 మేజర్ న్యూస్: నేడు మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సమావేశం ఏర్పాటు చేసినట్లు స్థానిక తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్ తెలిపారు. అంటరానితనం రూపు మాపుటకు నిమ్నజాతుల హింస వేధింపుల పై అవగాహన కల్పించేందుకు పౌర హక్కుల దినోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ చెప్పారు. ఈ సమావేశానికి ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సమ్మక్క సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

తాడ్వాయి జూలై 30 మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుధవారం ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయంలో జరుగుతున్న షేడ్ నిర్మాణ పనులను, క్యూలైన్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ .పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 మహా మేడారం జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు వెడల్పు,గద్దెల ప్రాంగణంలో క్యూలైన్లు మార్పులు చేర్పుల ఏర్పాట్లు,మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంట్, పోలీస్,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, పూజారులతో కలెక్టర్ చర్చించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేడారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య



సిబ్బందితో మాట్లాడుతూ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తతతో ఉండి, మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించాలని,ఫీవర్ సర్వే చేయాలని,



ఇంటింటి సందర్శనలో దోమల లార్వాను కలిగిన నీటిని తొలగించాలని,ప్రతి జరపీడుతులకు మలేరియా డెంగ్యూ ఆర్డిటి రక్త పరీక్షలు చేయాలని ఆరోగ్య సిబ్బందినీ ఆదేశించారు.ఉచిత వైద్య శిబిరానికి వచ్చి వైద్య సేవలు తీసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమం లో డీఎస్పీ రవీందర్, ఎండోమెంట్ ఈవో వీర స్వామి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, సమ్మక్క, సారలమ్మ ,గోవిందరాజు పగిడిద్దరాజు పూజారులు, ఎం సి హెచ్ టీం డాక్టర్ కీర్తి,స్టాఫ్ నర్స్ మమత,సూపర్వైజర్ సరస్వతి ఆరోగ్య కార్యకర్త రాజ్యలక్ష్మి, తిరుపతయ్య, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగంలో,కుటుంబంలో స్నేహశీలిగా మెలిగిన గొప్ప వ్యక్తిత్వం శ్రీనివాస్ ది

### ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్ ఉద్యోగ విరమణ పొందినందుకు ఉపాధ్యాయుల ఆత్మీయ ఘనసన్మానం

నెల్లికుదురు జులై 30 మేజర్ న్యూస్(సూర్య): ఉద్యోగంలో,కుటుంబ జీవితంలో స్నేహశీలిగా మెలిగిన గొప్ప వ్యక్తిత్వం ఉన్నటువంటి వ్యక్తి దారం శ్రీనివాస్ అనిప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులునిర్వహించి పదవి విరమణ పొందుతున్నందుకు ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్ తోకలిసి ఉపాధ్యాయులు తోటి ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కి ఘనంగా ఆత్మీయ వీడుకోలు సన్మానం నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్ మాట్లాడుతూ 1995 సంవత్సరంలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయునిగాకరీమాబాదులోచేరి, 2000







సంవత్సరం నుండి2008 సంవత్సరం వరకు యూపీఎస్ ఎంజే రోడ్డుపాఠశాలలో,2008 నుండి 2013 వరకుప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గిర్మాజీపేట లో,2013లో పదోన్నతి పొంది నల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి తదుపరి బదిలీలపై2018 నుండి 2021వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లక్ష్మీపురంలో,2022 నుంచి 2025 వరకుప్రభుత్వ ఉన్నత పాఠశాలలోఎంతోమంది విద్యార్థులకు బోధనతో పాటుగావిద్యాబుద్ధులు నేర్పించి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దారని అన్నారు.వారి ఉద్యోగ జీవితంపలు పలు విధాలుగా మలుపులు తిరిగినప్పటికీ ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితం సాఫీగా సాగాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్,రమేష్,వెంకన్న,రవి,శేఖర్ పిఈటి ప్రవీణ్, ఫాతిమా ,రాణి,సునీత, బొడ్డువీరస్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు రెవెన్యూ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### పలు రికార్డులు రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అర్జీల పరిశీలన

### రెవిన్యూ అదనపు కలెక్టర్ అనిల్ కుమార్

తొర్రూర్ జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య) : జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ అనిల్ కుమార్ తొర్రూర్ రెవిన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సుల ద్వారా మండలంలో స్వీకరించిన అర్జీలను రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. బుధవారం ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. భూభారతి సదస్సుల ద్వారా మండల పరిధిలో స్వీకరించిన





అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండల పరిధిలో ఉన్న ఆయా గ్రామాల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఎలాంటి రెవిన్యూ పరమైన సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీలో స్థానిక మండల తహశీ ల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ నరసయ్య , ఆర్ ఐ ఎండి.నజీరుద్దీన్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్ లో ఘనంగా మాక్ అసెంబ్లీ ఎన్నికలు

గణపురం రూరల్ జులై 30 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ లో బుధవారం మాకు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఓటర్లచే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియను ఎన్నికల వ్యవస్థగా పేర్కొంటారు. ఈ క్రమంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో జరుగే ఎన్నికల విధానం ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా



పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణలో విద్యార్థులు కీలక భాగస్వామ్యం పోషించే వీలుగా మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నియమావళి అనుసరించి ఎన్నికల ప్రక్రియను కొనసాగించామని, తద్వారా పాఠశాలలో కల్పించే మౌలిక వసతుల పట్ల, విద్యార్థుల క్రమశిక్షణ ఉల్లంఘన పట్ల



సవరణలు చేయడానికి వీలుంటుందని విద్యార్థుల్లో నాయకత్వపటిమను పెంపొందించవచ్చునని తెలిపారు బాలుర స్కూల్ ప్యూపిల్ లీడర్ ఆర్.సిద్ధార్థ, అడిషనల్ స్కూల్ ప్యూపిల్ లీడర్ ఎస్.రోషన్ బాలికల స్కూల్ ప్యూపిల్ లీడర్ ఆర్.నిత్య శ్రీ అడిషనల్ స్కూల్ ప్యూపిల్ లీడర్ జి.సాన్వి లు ఎన్నికైన వారికి పుష్పగుచ్చం అందజేసి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్,ఎన్నికల అధికారులుగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిఇటి లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రామలింగేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ట వేడుకలు

### ధ్వజస్తంభానికిప్రతి ఇంటి ఆడపడుచులతో జలాభిషేకం



నెల్లికుదురు జూలై 30 మేజర్ న్యూస్(సూర్య) : సుమారు 500 సంవత్సరాల పురాతన చరిత్రగల సోమసూత్ర శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పునఃనిర్మాణవేడుకలు అంగరంగవైభవంగా కొనసాగు తున్నా యని ఆలయ ప్రధాన అర్చకులు వెలకూచిసోమశేఖర శర్మ, నాగయ్యశాస్త్రి అన్నారు. బుధవారం గ్రామంలోని ప్రతి ఇంటి ఆడపడుచుజల బిందెలతో నూతనంగా స్థాపించబోతున్న ధ్వజస్తంభానికి,నూతన విగ్రహాలకు, ఉత్సవమూర్తులకు జలాభిషేకాలు నిర్వహించి,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ 28వ తేదీ నుండి 31 తేదీవరకు ఒకదాని తర్వాత మరొక కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయిఅని అన్నారు. భక్తులందరూ ఆలయానికి సకాలంలో చేరుకొని శివయ్య కృపకు పాత్రులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి విరాళం అందించిన జాటోతుహుస్సేన్ నాయక్

### ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆలయఅర్చకులు



నెల్లికుదురుజులై 30 మేజర్ న్యూస్(సూర్య):మండల కేంద్రంలో పురాతన శివాలయాన్ని నూతనంగానిర్మిస్తూ ధ్వజస్తంభ ప్రతిష్టకు జాతీయ ఎస్టీ కమిషన్ నెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ 50వేల విరాళాన్నిబిజెపి మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్,బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిమదన్ లాల్ చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి కమిటీసభ్యులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ తత్వాన్ని పెంపొందించేందుకు తప్పకుండా సహకరిస్తామని, ముందుంటామని అన్నారు.ఆలయ అభివృద్ధి కమిటీ తరపున ఆలయ అర్చకులుసోమశేఖర శర్మ,నాగయ్య శాస్త్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి యుగంధర్,లక్ష్మణ్,ప్రకాష్,సురేష్,మోహన్ రావు, ప్రవీణ్,రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

పరకాల, జూలై 30, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా





పరకాల పట్టణంలోని పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వాటి పురోగతి గురించి, పనులు పూర్తి చేయడంపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.



అనంతరం పరకాల పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సుష్మ, వార్డు అధికారులతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగే విధంగా, బిల్లుల చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా నడికూడ తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





# భూభారతి దరఖాస్తులను
# త్వరగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఐనవోలు తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి ఫైళ్లు, రిజిస్ట్రేషన్స్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**

ఐనవోలు, జూలై 30, మేజర్ న్యూస్ సూర్య: భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, రిజిస్ట్రేషన్ల గురించిన వివరాలను తహసీల్దార్ విక్రమ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి



తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, ఆర్ఐ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను
# త్వరితగతిన పూర్తి చేయాలి



**ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలి**

**గొర్రెలకు బ్లూ టంగ్ వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి**

**జిల్లా కలెక్టర్ - డాక్టర్ సత్య శారద**

గీసుగొండ జులై 30 మేజర్ న్యూస్ (సూర్య)ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే సిమెంట్,ఐరన్ కొనుగోలు చేయాలని,మేస్త్రీలకు అధిక ధర చెల్లించకూడదని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం మండలంలోని వంచనగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో లబ్దిదారులను కలెక్టర్ నేరుగా కలిసి, వారు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.గ్రావెల్ ఇసుక సిమెంట్ ఐరన్ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇందిరమ్మ లబ్ధిదారుల కొనుగోలు చేయాలని మేస్త్రీలకు అధిక ధర చెల్లించకూడదని,ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం అదే గ్రామంలో గొర్రెలు మేకలకు పశు సంవర్ధక శాఖ ద్వారా వేస్తున్న బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గొర్రెలలో బ్లూ టంగ్ వ్యాధి నివారణకు టీకాలు వేయడం తప్పనిసరి అని అన్నారు.జిల్లాలో అన్ని గ్రామాలు, మండలాల వారీగాటీకాలు వేసేందుకు ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో ఈ నెల 29 నుండి ఆగస్టు 8వ తేదీ వరకు బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించి జిల్లావ్యాప్తంగా 1.58 లక్షల గొర్రెలు, మేకలకు టీకాలు వేయడం జరుగుతున్నదని తెలిపారు.గొర్రెల పెంపకదారులు ముందస్తుగా వ్యాధి ప్రబలకుండా ఈ టీకాలు వేయించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం గ్రామాల్లో పారి శుధ్యం నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, పశు వైద్య అధికారి శ్రీనివాస్,సిబ్బంది తదితరులు ఉన్నారు.



## డ్రైన్ జంక్షన్ల పై వెంటనే మెషిన్ ఏర్పాటు చేయాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ టౌన్, జూలై 30, మేజర్ న్యూస్ సూర్య: మురుగు కాలువల జంక్షన్ లపై వెంటనే మెష్ లు ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పురపాలికల్లో చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సంబంధిత అధికారులతో కలిసి వరంగల్ పట్టణంలోని పలు మురుగు కాలువల జంక్షన్ లను, మురుగునీరు నిలిచే ప్రాంతాలను మేయర్ గుండు సుధారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ వరంగల్ పట్టణంలోని బట్టల బజార్ , కృష్ణ కాలనీ, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, డి మార్ట్ ముందు, చార్బోలి, ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ప్రాంతాల్లో మురుగు కాలువల జంక్షన్ లను, మురుగునీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో దాదాపు 100 మురుగు కాలువ జంక్షన్ ఉన్నాయని, వాటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మెష్ ఏర్పాటు చేయడంతో పాటు డ్రైన్ వరద నీరు సాఫీగా వెళ్లేలా ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు. ఐసీసీసి కు మ్యాపింగ్ చేసి, క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయాలన్నారు. మురుగు కాలువలపై కల్వర్టులు లేని చోట తక్షణమే నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి,ఈ ఈ శ్రీనివాస్, ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, డిఈ లు, ఏఈలు సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిఎం శ్రీ మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల మరమ్మతులు ప్రారంభం



### ఎమ్మెల్యే ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన పనులు

### పాఠశాలల కాంప్లెక్స్ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

### త్వరలో తీరనున్న విద్యార్థుల ఇబ్బందులు

గణపురం,జులై 30 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ కళాశాల, పాఠశాలలోని మరుగుదొడ్ల పనులకు మరమ్మతులు ప్రారంభమయ్యాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన బుధవారం పనులు కొనసాగుతున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మరుగుదొడ్లు పనిచేయకపోవడంతో విద్యార్థి ని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయమై పత్రికల్లో కథనాలు రావడంతో పాటు మంగళవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర



వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతులు మోడల్ పాఠశాలతో పాటు మండల కేంద్రంలోని వసతి గృహాలను పరిశీలించి విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై తీవ్రంగా స్పందించారు. ఒక దశలో జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోడల్ పాఠశాల మరుగుదొడ్లకు మరమ్మతులు చేయిస్తామని అన్నారు. దీంతో తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వెంటనే మరుగుదొడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను స్థానిక నాయకులను ఆదేశించారు. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా పాఠశాలల కాంప్లెక్స్ రోడ్డు పనులు కూడా సర్వే చేసి జెసిబి సహాయంతో రోడ్లు తవ్వకాలు ప్రారంభమయ్యాయి త్వరలో రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఒకపక్క మరుగుదొడ్ల నిర్మాణం పనులు మరోపక్క



రోడ్డు పనులు ప్రారంభం అవుతుండడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా దండు రమేష్

### హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



మల్హర్, జూలై 30 మేజర్ న్యూస్ సూర్య : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన దండు రమేష్ ను నియమకం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.రమేష్ ది ఎస్సీ మాలవర్గానికి చెందిన కుటుంబం. రామగుండం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మాలం మల్లేష్ అల్లుడిగా,ఉన్నతమైన న్యాయవాద చదువులు చదివిఇ వ్యక్తిగా పేరుంది.గత పదిహేనేళ్లుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షునిగా అహర్నిశలు కృషి చేస్తూ,మంత్రి శ్రీధర్ బాబు, శ్రీనుబాబు లకు నమ్మిన బంటుగా కొనసాగుతున్నారు.ఈ నేపథ్యంలో ఈజీఎస్ పథకంలో రాష్ట్ర స్థాయిలో గౌరవం దక్కడంపై రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క,రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు లకు రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అప్పజెప్పిన ఈ బాధ్యతకు మరింత గౌరవం పెరిగేలా చేస్తానన్నారు. దండు రమేష్ కు ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా పదవి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంచినీటి బోరు ఏర్పాటు

### ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన

### మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు

కాటారం, జులై 30, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ లో బూడిది పల్లి బీసీ కాలనీ, దేవరాపల్లి ఎస్సీ కాలనీలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో గ్రామంలో నీటి సమస్య ఉండడంతో బోరు మంజూరు చేశారు. బుధవారం రేగులగూడెం మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు, గంగారం గ్రామ సర్పంచ్ తెప్పెల






దేవేందర్, ప్రభాకర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ రావు మాట్లాడుతూ మంచినీటి సమస్య ను తీర్చడానికి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ దుద్దిల్ల శ్రీను బాబుకు దేవరంపల్లి గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామగుండ శ్రీనివాస్, మొగిలి రాజకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు

# సమయానికి బస్సు సౌకర్యం

### ఎస్ఎఫ్ఐ డిమాండ్

ఏటూరునాగారం. జులై 30.మేజర్ న్యూస్. సూర్య: ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ బుధవారం రోజున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటూ ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవితేజ మాట్లాడుతూ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు తుపాకులగూడెం నుండి ఏటూర్ నాగారం మండల కేంద్రం వరకు సమయానికి బస్సు రావడం లేదని మాలమూల ప్రాంతం నుంచి గ్రామంలో మంగపేట ,వాజేడు, వెంకటాపురం , తాడ్వాయి మండలాల్లో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఎటునాగారం వచ్చి చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు క్లాసులు కూడా సమయానికి అందకపోవడం ఒక్కొక సందర్భంలో ఉదయం పూట టిఫిన్ భోజనం తినలేనటువంటి పరిస్థితి విద్యార్థులకు ఇలా అయితే విద్యార్థులు మానసికంగా అనారోగ్యానికి గురవుతారని ఈ సందర్భంగా వారు అన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే జూనియర్ కాలేజీ విద్యార్థులకు డిగ్రీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్న భోజనం త్రాగునీరు అమలు చేయాలని పేద మధ్య తరగతి కుటుంబాల నుంచి ఉన్నత చదువులు చదువుకునేందుకు డిగ్రీ కళాశాలకు, ఐటిఐ ,జూనియర్ కళాశాలకు, హైస్కూల్ కు వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సు లేకపోతే ఉన్నత చదువులు ఏ విధంగా చదువుకుంటారు ఎగ్జామ్స్ ఏ విధంగా రాస్తారని వారు మండిపడ్డారు.అదే విధంగా కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎస్సీ, బీసీ ఎస్ఎంఎస్ కాస్పొటిక్ హాస్టల్లో ఏర్పాటు చేయాలని




వారు అన్నారు ఇలా అయితే విద్యార్థులకు అప్ అండ్ డౌన్ చేసే క్రమంలో అలసిపోవడం ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంటదని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు హాస్టల్లో తక్షణమే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు ఐటిడి అధికారులు విద్యార్థుల సమస్యలు పై స్పందించాలి లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింగరావు, రాకేష్ ,స్వామి ,ధనుష్ పాల్గొన్నారు.

# మహా ధర్నా ను జయప్రదం చేయండి



జఫర్ గడ్, జూలై 30 మేజర్ న్యూస్ సూర్య;ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితీ ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటిన జనగామ జిల్లా కేంద్రంలో జరిగే

మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోరాట సమితి నాయకులు డీటీఎఫ్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ఉపాధ్యాయులను కోరారు.జఫర్ గడ్ ఉన్నతపాఠశాలలో బుధవారం హిందీ పండిట్ల కాంప్లెక్స్ సమావేశం జరిగింది. భోజన విరామ సమయంలో సంఘాల నాయకులు వీరితో కలిసి పాంప్లేట్ ను విడుదల చేసారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుచూ సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం ఎలా నిర్లక్ష్యం వహించిందో, ఇప్పటి ప్రభుత్వం కూడా దాటవేత విధానాన్ని అవలంభిస్తుందన్నారు.ఇందుకు నిరససనగా ఉపాధ్యాయ సంఘాలు యూఎస్ పీసీ గా ఏర్పడి దశలవారి పోరాట కార్యక్రమాలను చేపట్టిందన్నారు .రెండవ దశ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల వద్ద ధర్నా కార్యక్రమంను చేపట్టిందన్నారు.ఒకటిన జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందం,నాగయ్య,సిరాజొద్దిన్ ,స్టేషన్ ఘన్ పూర్ ,చిల్పూర్ మండలాలకు చెందిన సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

# నూగూరులో మద్యం షాపుకు పీసా గ్రామసభ ఆమోదం

వెంకటాపురంనూగూరు జులై 30 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండలం నూగూరు గ్రామంలో మద్యం షాపు ఏర్పాటు కోసం బుధవారం నిర్వహించిన పీసా గ్రామసభలో ఏకగ్రీవంగా ఆమోదం లభించడం జరిగింది ఈ సందర్భంగా మద్యం షాపు కావాలా వద్దా?' అనే ఏక వాక్య తీర్మానాన్ని సమావేశంలో ప్రవేశపెట్టగా, గిరిజన ఓటర్లు చేతులెత్తి మద్దతు తెలపడంతో మద్యం షాపు ఏర్పాటుకు గ్రామసభ నుంచి అనుమతి లభించడం జరిగింది ఈ గ్రామసభకు మండల అభివృద్ధి అధికారి రాజేంద్ర ప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు, పీసా ఉపాధ్యక్షుడు మండెల వెంకటేశ్, మొబలైజర్ మనుబోతుల సురేష్, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, గిరిజన ఓటర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.







## రాచపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం మీద వ్యవసాయశాఖవెలుగు రేఖ ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన సమావేశం

### మండల వ్యవసాయ అధికారి నవీన్

వెంకటాపురంనూగూరు జూలై 30 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండలం రాచపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం మీద వ్యవసాయ శాఖ వెలుగు రేఖ ఎన్జీవో ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈరోజుల్లో ఎరువులు పురుగుల పురుగుమందుల వాడకం అధికమైందని దానివల్ల భూమి తన సారాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు అందువల్ల క్రమంగా మనము ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లాల్సిన అవసరం ఉందని రైతులు తమకున్న పొలంలో కొంతవరకైనా సహజ పద్ధతులతో తయారైన జీవామృతం పంచగవ్య లాంటి పదార్థాలతో రసాయన పురుగుమందుల అవసరాలు లేకుండా పంటలు పండించుకోవాలని దీని వల్ల తమ ఆరోగ్యాలు కూడా మెరుగుపడతాయని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వెలుగురేఖ ఎన్జీవో సీఈవో రజిత, ట్రైనర్ సాంబయ్య ఏఈఓ శ్యామ్ కుమార్ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక

### విద్యార్థులను సన్మానించిన పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు



కాటారం, జూలై 30, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు బుధవారం తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో అండర్-16, అండర్-12 విభాగంలో రన్నింగ్ పోటీల్లో రాణించినట్లు పేర్కొన్నారు. అండర్-12 విభాగంలో మొదటి స్థానంలో జే. అవినాష్, రెండవ స్థానం లో అభిరామ్ లు నిలిచారు. అండర్-16 విభాగంలో మొండి అనే విద్యార్థి రెండవ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృషితలు అభినందించి మెమొంటో, శాలువాలతో సన్మానించారు. మున్ముందు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు కార్తీక్, వెంకటేష్, సమ్మయ్య, పున్నం, సంతోష్, స్వప్న లు ఉన్నారు.

## విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత

# బిఆర్ఎస్ ప్రభుత్వానిదే



### పదేళ్లపాటు విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు

### ప్రజా ప్రభుత్వంలో విద్యా రంగానికి పెద్దపీట వేశాం

### కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారు

### భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్

గణపురం, రూరల్ జూలై 30 మేజర్ న్యూస్ సూర్య: గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విద్యా రంగాన్ని అస్తవ్యస్తం చేసిందని భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రపాక రాజేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతులు స్కూళ్లలో విస్తృత పర్యటనలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. గడిచిన 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని అప్పుడు వసతి గృహాల విద్యార్థుల సమస్యలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. గడిచిన 10 సంవత్సరాల్లో మండల కేంద్రంలో ఒక ఎంఈఓ నుకూడానియమించలేదని పిల్లలకు ఎటువంటి కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు ఇవ్వలేదని పాఠ్య పుస్తకాలు ఏక రూప దుస్తువులను ఇవ్వలేదని వారు తినే భోజనాన్ని ఒక్కరోజు ఎలా ఉందని అడిగిన పాపాన పోలేదని విమర్శించారు. భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు అభివృద్ధిని చూసి ఓర్వలేక. ఏ అంశాల మీద మాట్లాడాలో అర్థం కాని పరిస్థితిలో విమర్శలకు దిగుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నిర్మించిన పాఠశాలను ఏ రోజైన తనిఖీ చేశారా. మీ నాయకులైన తనిఖీ చేశారా. కనీసం పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఏ రోజైన భర్తీ చేశారా. హాస్టల్లో స్కావెంజర్ పోస్ట్ లను నియమించాలని జ్ఞానం కూడా లేకుండా మీరు మీ నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని విద్య వ్యవస్థలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయిలకు ఎదిగేలా చేయాలని దృఢ సంకల్పంతో, కృషి చేస్తున్నాడని ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తమ పద్ధతులు మార్చుకొని అభివృద్ధికి కలిసి రావాలని వారు హితవుపలికారు ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ. వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్. మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ గౌడ్. మాజీ వార్డ్ సభ్యులు గంధం ఓధాకర్. సీనియర్ నాయకులు బాల్య కుమార్. పూదరి రవి. ఎస్కే జానీ. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

### పోస్టర్ ఆవిష్కరించిన

### ఉపాధ్యాయ సంఘాల నేతలు

గోవిందరావుపేట, జులై 30 (మేజర్ న్యూస్ సూర్య): ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని యు.ఎస్.పి.ఎస్ ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.ఎస్ నాయకులు చాప బాబు దొర, రెడ్డి వాసుదేవ రెడ్డి, హాట్కార్ సమ్మయ్య, తోలేం లక్ష్మయ్య, బి శ్యాంసుందర్, రెడ్డి కొర్ర రఘురాం ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ చల్వాయి గౌట్ హైస్కూల్ గోవిందరావుపేట నందు దశల వారి కార్యక్రమాలో భాగముగా బుధవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చాప బాబు దొర మాట్లాడుతూ కొన్ని ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగ విద్యకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పిఆర్సిని 51 శాతం ప్రకటించి వెంటనే అమలు చేయాలని పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కారం చేయాలని పలుమార్లు కోరినప్పటికిని ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేజీబీవీలకు మోడల్ స్కూల్ లకు వేతనాలను పెండింగ్లో పెట్టకుండా జీరో వన్ జీరో ద్వారా వారి వేతనాలను విడుదల చేసే విధంగా ప్రభుత్వ కృషి చేయాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దివాకర్, కే. సోమిరెడ్డి ఎస్. చంద్ర రెడ్డి, ఆంగ్లము, హింది స్కూల్ కాంప్లెక్స్ లో పాల్గొన్న వివిధ పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు. ఆగస్టు 1న జరిగే ధర్నా బదులుగా ఆగస్టు 5న ప్రతి జిల్లా కేంద్రాలలో జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కృషి చేయాలని అందరు మద్దతు తెలపాలని తెలియజేయడం జరిగింది.

# పేదల గుడిసెలను కూల్చడం అన్యాయం

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

### డిపిఎఫ్ రాష్ట్ర నాయకుడు చుంచు రాజేందర్

గీసుగొండ జులై 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మొగిలిచర్ల శివారులో గల పోగుల ఆగయ్య నగర్ లో మునిసిపల్,పోలీస్ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పేదల గుడిసెలను కులగొట్టటం దారుణ మని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్య తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం గుడిసెలు కూల్చివేసిన సంఘటన స్థలాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమంగా గుడిసెలను కూల్చడం వలన పేదలకు పప్పు, ఉప్పు, వస్త్రాలు,బీరువా పదివేల రూపాయల నగదుతో పాటు,లక్షల ఆస్థి నష్టం జరిగిందన్నారు.ఈ గుడిసెల పక్కన అధికార పార్టీ నాయకులకు చెందిన విలువైన భూములు ఉండడం చేత అధికారులు కబ్జాదారులకు,అధికారం పార్టీ నాయకులకు మద్దతుగా గుడిసవాసులను ఖాళీ చేయాలని బెదిరించి,భయభ్రాంతులకు గురిచేస్తూ,గుడిసెలను తొలగించడం హేయమైన చర్య అన్నారు.దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సత్య శారద వెంటనే గుడిసెలను సంద ర్శించాలని బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. డిపిఎఫ్ రాష్ట్ర నాయకుడు చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఆ ప్రదేశంలో పేదలకు పక్క గృహాలు నిర్మిం చాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్, చుంచు రాజేందర్, కలకోటి మహేందర్ ,చాపర్తి కుమార్ గాడ్గే, పోత సునీత,మాదాసి సుదర్శన్, సొసైటీ చైర్మన్ దొంగల రమేష్, గుడివాసులు గాజు కళమ్మ, గణిపాక రేణుక, రజిత, సప్న ,కవిత,సరోజన,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి



## జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

కాటారం, జులై 30, మేజర్ సూర్య న్యూస్: డెంగ్యూ, ఇతర విష జ్వరాల పట్ల అధికారుల అప్రమత్తంగా ఉండాలని , కేసులు ఎక్కువగా నమోదైన ప్రాంతాలలో మండల అధికారులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆదేశించారు. బుధవారం మండలంలోని బొప్పారం, గూడూరు గ్రామాలలో పర్యటించి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, శానిటేషన్ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మంగళ శుక్రవారాల్లో డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జ్ డాక్టర్ శ్రీదేవి, మండల వైద్యాధికారి మంతెన మౌనిక, ఎంపీఓ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు

గోవిందరావుపేట, జూలై 30 (మేజర్ న్యూస్ సూర్య): మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు గస్తిని ముమ్మరం చేశారు జాతీయ రహదారిపై వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అనుమానితుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పస్రా ఎస్సై కమలాకర్ ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు మొదలుకావడంతో పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే మార్గాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా సరిహద్దుల్లోని పోలీస్స్టేషన్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నా



మని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు.

# గురుకుల కళాశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు



చిట్యాల, జులై 30 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లను నేడు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి తెలిపారు. జిల్లాలోని ఫస్ట్ జోన్ కు చెందిన పదవ తరగతిలో పాసైన విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ లో ప్రవేశాలకు కోసం బైపిసి లో రెండు ఎంపీసీలో మూడు గ్రూపుల్లో ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. పదో తరగతి లో 400 మార్కులు పైగా సాధించిన విద్యార్థులకు నేడు గురువారం గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు, విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, మూడు పాస్ ఫోటోలు, మూడు సెట్లు జిరాక్స్, కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఆసక్తి గల ఎస్సీ విద్యార్థులు ఉదయం తొమ్మిది గంట నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని అదే రోజు సాయంత్రం అర్హుల జాబితా ప్రకటిస్తామని ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి తెలిపారు.

## విద్యార్థులకు టై,బెల్ట్ లు పంపిణీ




గీసుగొండ జులై 30 మేజర్ న్యూస్ (సూర్య)జడ్.పి.హెచ్.ఎస్ ధర్మారం ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసి,పదవి విరమణ పొందిన బి.వజ్ర పాఠశాల పిల్లలకు టై,బెల్ట్, బ్యాడ్జెస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య,ఉపాధ్యాయుల సమక్షంలో సుమారు 25 వేల పైచిలుకు విలువ చేసే టై,బెల్టు,బ్యాడ్జీలు అందచేశారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండల సి.ఐ. ముత్యం రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన బిజెపి పార్టీ కమిటీ సభ్యులు




వెంకటాపురంనూగూరు జులై 30 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సిఐ ముత్యం రమేష్ కి బిజెపి మండల కమిటీ తరపునుండి శాలువాతో కప్పి సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రా మెల్ల రాజశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్ బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి మండల ప్రధాన కార్యదర్శి నోముల శ్రీ కిషన్ నవీన్ ప్రశాంత్ పలుగురు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం

## జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి



**భీమదేవరపల్లి, జూలై 30(మేజర్ న్యూస్ సూర్య):** సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకమని, జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాములాంటిదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తమ జీవితాలను తాకట్టు పెట్టి వృత్తి పట్ల నిబద్ధతతో జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని, జర్నలిస్టుల సంక్షేమానికి బిజెపి పార్టీ కట్టుబడి ఉందన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. సమాజ సేవలో జర్నలిస్టులు నిస్వార్థంగా పనిచేస్తారని, వారి త్యాగాలు గొప్పవని ప్రశంసించారు. జర్నలిస్టులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మీడియా రంగంలో పనిచేస్తున్నారని, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జర్నలిస్టులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్, నాయకులు గుర్రాల లక్ష్మారెడ్డి, దొంగల కొమురయ్య, మార్పాటి అశోక్ రెడ్డి, మ్యాకల రాజు, అంబీర్ కవిత, బొజ్జపూరి పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## యూ.ఎస్.పి.సి ఆధ్వర్యంలో నిర్వహించే

# ధర్నాను విజయవంతం చేద్దాం

## విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యూ.ఎస్.పి.సి నిరంతరం పోరాడుతుంది



**దేవరుప్పుల జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య):** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో జరుగే ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం ముఖ్య నాయకులు కోరారు. బుధవారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన తెలుగు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి యు.ఎస్.పి.సి నాయకులు ఎం. శ్రీనివాసాచారి ఎం. లక్ష్మణ్ జీ ఈ. రమేష్ సత్తయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో రెండవ దశ ఉద్యమంగా ఆగస్టు 5వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి యు.ఎస్.పి.సి నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఆగస్టు 23న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నాను విజయవంతం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలు గత రెండు సంవత్సరాల నుండి అమలు కానీ పిఆర్సి నివేదికను, పెండింగ్ లో ఉన్న డి ఏ లను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అన్ని కేడర్ల బదిలీలు షెడ్యూలు తక్షణమే విడుదల చేయాలని పిఎస్ హెచ్ఎంలో ప్రమోషన్స్ కల్పించాలని అర్హత ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ వెంటనే ప్రకటించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీవితాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఎన్జీవోల జోక్యాన్ని నివారించాలని, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస బేసిక్ పే విధానాన్ని అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. కొత్త జిల్లాలకు డిఇఓ పోస్టులు, ప్రతి రెవెన్యూ డివిజన్ కు ఉపవిద్యాధికారులను నియమించాలని అన్నారు. అనంతరం ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి. జహంగీర్ జి. శంకరయ్య వరప్రసాద్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు పెట్రోల్ డీజిల్ అందించాలి

## రైతుల సౌకర్యార్థం ఫిల్లింగ్ స్టేషన్ నిర్మించడం అభినందనీయం

## నూతన టీఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**దేవరుప్పుల జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని రామచంద్రపురం క్రాస్ కోలుకొండ గ్రామంలో టీఆర్ సంస్థకు చెందిన నూతన ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి. ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యవసాయ వేత్త మారేటి మల్లారెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి టీఆర్ స్టేషన్ యజమాని మారేటి మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, నాణ్యత ప్రమాణాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు పెట్రోల్ డీజిల్ అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఇటువంటి సేవా కేంద్రాలు కీలకమని, నాణ్యమైన ఇంధన సౌకర్యాలు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని, ఈ ఫిల్లింగ్ స్టేషన్ స్థాపనతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఇలాంటి పరిశ్రమల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, ఈ ప్రయోజనాలను ప్రజలకందించేందుకు ముందుకొచ్చిన మారేటి మల్లారెడ్డిని అభినందిస్తున్నానని తెలిపారు. అనంతరం ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు ఝాన్సీరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాస్ రాజు కుటుంబానికి ఆర్థిక సాయం

**కమలాపూర్ జూలై 30 మేజర్ న్యూస్ సూర్య :-** కమలాపూర్ మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ మాస్ రాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎల్ఐసి ఏజెంట్స్ సంక్షేమ సంఘం రాజు కుటుంబాన్ని పరామర్శించి 25,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. రాజు కుటుంబానికి అండగా ఎల్ఐసి సంక్షేమ సంఘం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మరణాంతరం ఎల్ఐసి ఏజెంట్ కి అందవలసిన బెనిఫిట్స్ సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పంజాల ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహారెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్ సంఘం సభ్యులు నాగవల్లి శ్రీనివాస్, కత్తి రమేష్, జక్కు శ్రీనివాస్, యార సమ్మయ్య, కడారి అశోక్, పెండ్యాల సారంగపాణి, ముక్క మధు, ఒడ్డే రమేష్, కొండ తిరుపతి, జక్కే శ్రీనివాస్, సమ్మెట రఘు బాబు, బండారి కుమారస్వామి, ఆకినపల్లి శ్రీనివాస్, అరుణ్ కుమార్, దేవత రవి తదితరులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

# ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇవ్వండి

## - జర్నలిస్టుల సొంతింటి కలను నిజం చేయండి, పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు



**పెద్దవంగర : జులై 30 (సూర్య న్యూస్)**
వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి బుధవారం వినతి పత్రం అందించారు.ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ జాగృతికి నిరంతరం కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి మరియు సభ్యులు మాట్లాడుతూ భూముల ధరలు ఆకాశాన్ని అంటగా, జర్నలిస్టులు చాలా పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నామని, వర్కింగ్ జర్నలిస్టులు ఇంటి స్థలం కొనలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. నేటికీ పాత్రికేయుల సొంతింటి కల కలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి ఇండ్ల స్థలాలు ఇస్తానని మభ్యపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. గత పదేళ్ల కాలంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకు ఆశలు చిగురించాయని అన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీసి సామాజిక దృక్పథంతో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ,ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం మాట్లాడే హక్కును హరించినా.. మీడియా ఎంతో ధైర్యంగా ప్రజా సమస్యలను ఎత్తి చూపిందని తెలిపారు. ప్రజలకు పూర్తి పారదర్శక పాలన అందించడంలో పాత్రికేయుల సహకారం ఎంతో అవసరమని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వానికైనా చెవులు, కళ్లు మీడియానే కాబట్టి, మీడియాలో పనిచేసే విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం వల్ల పారదర్శకమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి, సమాజహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లైతే వారి కుటుంబాల సొంతింటి కళను సాకారం చేసినట్లు అవుతుందని తెలిపారు. శాసనసభ్యులుగా తమ పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించి, ఈ మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇల్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సానుకూలంగా స్పందించి, జర్నలిస్టుల సమస్యలను వెంటనే తీరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రాయారపు రాజు, ప్రధానకార్యదర్శి తులసి వేణు,కోశాధికారి జలగం శ్రీను సభ్యులు సదానందం, బుచ్చన్న , బాలాజీ శ్రీశైలం, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటల్లోపురుగు నివారణ కు సస్యరక్షణ చర్యలు

**- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు**
**- మండల వ్యవసాయ అధికారి పి వాహిని**

**దంతాలపల్లి జులై30(సూర్య న్యూస్):**
ఆగపేట గ్రామ శివారులో గల పత్తి పంటలను పరిశీలించిన,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు,ఏఓ పి వాహిని ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ పర్యటనలో భాగంగా పత్తి పంటలో వచ్చే రసం పీల్చే పురుగులు,పొగాకు లద్దె పురుగు మరియు గులాబీ రంగు పురుగు నివారణ చర్యల పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుగులోత్ భట్టు నాయక్ , మండల వ్యవసాయ అధికారి వాహిని,ఏవో టెక్నికల్ శ్రీదేవి మరియు రాజు ,వ్యవసాయ విస్తరణ అధికారులు ఇరుగు ఉదయ్ కిరణ్, మురహరి దీక్షిత్ కుమార్ మరియు ఆగపేట గ్రామ రైతులు మురళి నరేష్ సుమన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు..

## కేసముద్రం మండల నాయకులు,వ్యాపారస్తులు..



**కేసముద్రం, జూలై 30:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్,సుహాసిని దంపతుల కుమార్తె దివ్య, ప్రసాద్ ల వివాహ వేడుకలు బుధవారం హైదరాబాద్ లోని నైనా కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు మహబూబా బాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ మహోత్సవానికి రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు మర్రి రంగారావు,చల్ల లింగారెడ్డి,చల్ల శ్రీనివాస్ రెడ్డి,రావుల రవి చందర్ రెడ్డి, ఓబిసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,మాజీ ఎంపీపీ వోలం చంద్ర మోహన్, మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,వేం రాం చంద్రా రెడ్డి, దామరకొండ ప్రవీణ్ కుమార్,చిలువేరు సమ్మయ్య గౌడ్, మహమ్మద్ నజీర్ అహ్మద్ కఘుటం శ్రీనివాస్, జాటోత్ హరిష్ నాయక్, సట్ల వెంకన్న,గుగులోత్ వీరు నాయక్,బానోత్ వెంకన్న,బిర్రు వెంకన్న, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్,కె. యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైనన్ని యూరియా అందుబాటులో ఉన్నాయి

**నెల్లికుదురుజులై 30 మేజర్ న్యూస్(సూర్య)**

## జిల్లా మండల వ్యవసాయ అధికారులు



రైతులకు అందుబాటులోఎరువులను ఉంచాలని, కృత్రిమ కొరతసృష్టి ంచకూడదని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు.బుధవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు మండల వ్యవసాయ అధికారి షేక్ యస్మీన్ ఆధ్వర్యంలో మండలంలోనీ పలు ఫెర్టిలైజర్ షాపులనుప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆగ్రో రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసిఈ తనిఖీ లో భాగంగా ఎరువుల నిల్వలను, ఈ పాస్ మెషిన్ లో గల స్టాక్ వివరాలు,స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంత రం జిల్లా వ్యవసాయ అధికారిమాట్లాడుతూ ఎరువుల డీలర్స్ MRP ంటుకే ఎరువుల ను రైతులకు విక్రయించాలని ఎరువులను అధిక ధరల కు అమ్మిన కృతిమ కొరత సృష్టించినా సంబంధిత డీలర్స్ పైన కఠిన చర్యలు తీసుకోవడం, ఫెర్టిలైజర్ లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఫెర్టిలైజర్ డీలర్ లు షాపు ముందు స్టాక్ బోర్డు,ధరల బోర్డు పెట్టాలని,రైతులు అవసరం మేరకు యూరియా ఎరువు ను వాడాలని అధికముగా వాడటం వల్ల భూ సారం దెబ్బతిని భవిష్యత్తు కాలంలో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని ఆదే విధంగా వాతావరణంకలుషితం అవుతుందని సూచించారు. అదే విధంగా రైతులు నానో యూరియా వాడటం వల్ల పర్యావరణానికి మేలు చేస్తుందని పంటకి లాభసాటి గా ఉంటుందని సూచించారు. మండలం లోని రైతులకు కావలసిన యూరియా అందుబాటులో ఉంటుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,యూరియా కావలసిన రైతులు తమ సొసైటీ పరిధి లో తీసుకోవాలని సూచించారు.

### పీఏసీఎస్ ధన్నసరి ఎరువుల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసిన

# వ్యవసాయ శాఖ అధికారులు...



**కేసముద్రం,జూలై 30:**

మహబూబాద్ జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు కేసముద్రం మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్నతో కలిసి బుధవారం కేసముద్రం మండలంలోని దన్నసరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రం,ఆగ్రో రైతు సేవ కేంద్రం సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సెంటర్లలో ఉన్న యూరియా నిలువలు , స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు,గోదాం బ్యాలెన్స్,పిఓఎస్ మిషిన్, స్టాక్ బోర్డు బాలన్స్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి సేల్స్ పాయింట్ ఇంచార్జ్ పైన తెలిపిన అన్ని రిజిస్టర్లు, గోడౌన్ బ్యాలెన్స్ ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు.రైతులకు పిఓఎస్ మిషన్,ఆధార్ కార్డు ద్వారా మాత్రమే యూరియా ఇతర ఎరువులను సప్లై చేయాలని సూచించారు. ప్రతి రైతు విధిగా ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకువెళ్లి, ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,ఆగ్రో రైతు సేవ కేంద్రాలు,రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా యూరియా ఇతర ఎరువులను పొందాలని, అదేవిధంగా ప్రైవేటు వ్యాపారుల వద్ద యూరియా అందు బాటులో ఉన్నందున రైతులు ఎవరు అధైర్య పడకుండా పంటకు కావలసిన మోతాదులో మాత్రమే యూరియాను వాడాలని,నానో యూరి యాను రైతులు అలవాటు చేసుకుని పంటలలో పై పాటుగా పిచికారి చేసుకొని మంచి దిగుబడులు పొందాలని సూచించారు.డీలర్లు ఎవరైనా యూరియాను కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా నిత్యావసర వస్తువుల చట్టం 1955,ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.అనంతరం ధన్నసరి గ్రామ శివారులో ఉన్న పత్తి,వరి పంట క్షేత్రాలను పరిశీలించి,ప్రస్తుతము పత్తిలో,మొక్కజొన్నలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున, రైతు సోదరులు కలుపు నివారణ చర్యలు చేపడుతూ పై పాటుగా రసం పీల్చే పురుగుల మందులను పిచికారి చేసి పత్తి మొక్కజొన్న,వరి పంటలలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి.వెంకన్న, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో గోపాల మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కేసముద్రం డి. రాజేందర్, ఆగ్రో రైతు సేవ కేంద్రం ధన్నసరి నిర్వాహ కులు డి.రాజు, రైతులు పాల్గొన్నారు.



# వల్మిడి విద్యుత్ సబ్ స్టేషన్ లో రైతుల నిరసన...

**పాలకుర్తి జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండలం వల్మీడీ గ్రామంలో రైతులు నిరసనకు దిగారు. గత 3నెలల నుండి విద్యుత్ అంతరాయం వల్ల ఇబ్బందులు పడుతున్నామని. వెంటనే ఈ విద్యుత్ అంతరాయం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ నిరసనకు దిగారు. పలుమార్లు పాలకుర్తి ఏఈకి విన్నపించుకున్న పట్టించుకోలేదని రైతులు తెలిపారు.ఈ అంతరాయం వల్ల కొన్ని వందల ఎకరాలు నాట్లు ఆగిపోయాయని వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యుత్ అంతరాయాన్ని పరిష్కరించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ రైతులు కొలుపుల సుధాకర్, గుండు శ్రీనివాస్, చేవెళ్లి మల్లయ్య, వాసూరి అంజయ్య, చేవెళ్లి నరసయ్య, గంట రాజు, చేవెళ్లి శ్రీశైలం, పోలాస బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు తీర్పు చారిత్రాత్మకం



**నడి కూడ, జులై 30 మేజర్ న్యూస్ సూర్య**

డీఎస్సీ 2003 నోటిఫికేషన్ కింద నియామకమైన ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానానికి అర్హులంటూ మంగళవారం హైకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చిందని, అది వేలది మంది ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగు నింపుతుందని పిఆర్టియు నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ అన్నారు. కోర్టు తీర్పు అందిన వెంటనే రాష్ట్ర విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇస్తూ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఏరుకొండ రవీందర్ గౌడ్ ఎంపిక

**ఐదవ ఇన్స్టాలేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ.**




**ఆత్మకూరు జులై 30, మేజర్ న్యూస్ (సూర్య):**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేశాయ్ ఆత్మకూర్ ఐదవ ఇన్స్టాలేషన్ కార్యక్రమం సోమవారం హనుమకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. క్లబ్ అధ్యక్షుడిగా ఏరుకొండ రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నాగబండి శివప్రసాద్, కోశాధికారిగా బాదం వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. సమాజ సేవే ధ్యేయంగా కలిగిన ఏరుకొండ రవీందర్ గౌడ్ అధ్యక్ష పదవికి ఎంపికవడం ప్రతి ఒక్కరినీ ఆనందింపజేసింది. ప్రజలకు సేవ చేయడంలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, నిరంతర కృషి ఇప్పటికే ఆయన్ను ఒక విశ్వసనీయ నాయకుడిగా ప్రజల్లో నిలబెట్టింది. పలు సేవా కార్యక్రమాల ద్వారా, సహృదయతతో నిరాడంబరంగా ముందుండి నడిచే వ్యక్తిగా ఆయనకు పేరుంది. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య (డిస్ట్రిక్ట్ గవర్నర్), లయన్ ఎన్. సుధాకర్ రెడ్డి (ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్), లయన్ పి. హరికృష్ణ రెడ్డి (సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్), లయన్ సోమయ్య (జోన్ చైర్ పర్సన్), ఊరుకొండ రాజేందర్ (చార్టెడ్ ప్రెసిడెంట్), టీస్గిల్ కారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. క్లబ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, “సేవ చేసేందుకు ఇది ఒక మంచి వేదిక. సమాజంలో అవసరమైన ప్రతి వ్యక్తికి సహాయం చేయడమే మా లక్ష్యం. బృందంగా పనిచేసి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడతాం,” అని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉత్తమ శ్రద్ధతో, అందరి ఉత్సాహభరిత సహకారంతో విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. కొత్త నాయకత్వంతో దేశాయ్ ఆత్మకూర్ లయన్స్ క్లబ్ మరింత సేవా ప్రాధాన్యంతో ముందుకు సాగనుందని హామీనిచ్చారు.

# ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలు మానుకోవాలి

## డోర్నకల్ సిఐ కి రాజ్యాంగం తెలుసా ? డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాట్ కామెంట్స్



**డోర్నకల్ జూలై 30: మేజర్ న్యూస్ (సూర్య)**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డోర్నకల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా పెద్దఎత్తున జనసమీకరణ చేసి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ అధికార పార్టీ పై నిప్పులు చేరిగరు బీసీలకు 42శాతం రిజర్వేషన్ లు ఇచ్చే దమ్ము రేవంత్ ప్రభుత్వానికీ లేదని బీసీలకు 42శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చిన తరువాతనే ఎన్నికలకు రావాలని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే డోర్నకల్ నియోజక వర్గంలో 26 ఎస్టీ,ఎస్సీ కేసులు నమోదు చేశారని డోర్నకల్ సీఐ కి ప్రజా స్వామ్యం తెలియదని రాజ్యాంగం తెలియదని మాజీ ఎమ్మెల్యే నైనా నాపైనా కూడా కేసులు పెట్టారని పోలీసులకు జీతాలు కాంగ్రెస్ నాయకులు ఇవ్వడం లేదని ప్రజల సొమ్ముతో జీతం వస్తుందని మర్చిపోవదని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కు కండ్లు నెత్తి కెక్కినయని ఆయన తాత జాగీరు లా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతు న్నాడని ఆయనపై సూర్యాపేటలో ఎన్నో కేసులు ఉన్నాయని 45 ఏండ్ల నా ప్రజా జీవితం లో ఇటువంటి చేష్టలు, చిల్లర రాజకీయాలు నేను చేయలేదని ఆయన లాంటి చిల్లర మాటలు నేను మాట్లాడనని ఆయన లాంటి వాళ్ళను నేను లెక్క చేయనని హెచ్చరించారు.ఇసుక దందా గురించి విమర్శించే ఎమ్మెల్యే కు ఇప్పుడు వందలాది ట్రాక్టర్ లతో ఇసుక నడుస్తుంటే కనిపించడం లేదాని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విద్యాసాగర్, బిక్షంరెడ్డి, వెంకటేశ్వర్లు, బోసు వెంకన్న మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పాలకుర్తిలో పోస్టుమార్టం గది ప్రారంభం ఎప్పుడు

## ఏండ్లు గడుస్తున్నా ప్రారంభించని వైనం పారిశుద్ధం కొరవడిన ప్రభుత్వ దవాఖాన



**పాలకుర్తి జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మించిన పోస్టుమార్టం గది ఏండ్లు గడుస్తున్న ప్రారంభానికి నోచుకోలేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు.బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో పోస్టుమార్టం గదిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన పోస్టుమార్టం గది ఈ ప్రాంతంలో పాలకుర్తి పరిసర మండలాల ప్రజలకు అనుకూలంగా ఉండాలనే లక్ష్యంతో నిర్మించిన గది ప్రారంభించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని పేర్కొన్నారు.ప్రజా పాలన పేరుతో పరిపాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే పోస్టుమార్టం గదిని ప్రారంభించి ప్రజలకు సేవలందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దావఖన ఉత్తర దిశలో నీటిమరుగు ఎప్పుడు ఏ కాలంలో నైనా తడి ఆరకుండా ఉంటుందని ఆస్పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలు చెట్లు చెదారాలు కూడా మరుగుతో నెలకొందని వారు తెలిపారు. ప్రజల ఇండ్ల చుట్టూ పరిశుభ్రత పర్యావరణం బాగుండాలని చెప్పే వైద్యులు ఆస్పత్రిలో పర్యావరణ లోపం రాహితంగా పరిశుభ్రంగా ఉండాల్సిన ఆసుపత్రిలో పర్యావరణ పరిశుభ్రతగా పాటించకపోవడం శోచనీయంగా ఉందన్నారు. ఆస్పత్రిలో పరిశుభ్రత కాపాడుటకు అధికారుల నిర్లక్ష్య కారణమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసం పెల్లి నాగయ్య, ఎదునూరి మదార్, బెల్లి సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ నాయక్ దాతృత్వం..

## నిరుపేద పెళ్లికూతురు ఇంట విందుకు రూ.18 వేల విలువైన వంట సామాగ్రి అందజేత



**కేసముద్రం:జూలై 30:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండా (ఎస్టీ కాలనీ) లో తల్లిని కోల్పోయిన నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోత్ వీరన్న,సునీత దంపతుల కుమార్తె గుగులోత్ అంజలికి బుధవారం వివాహం జరిగింది.ఐదు సంవత్సరాల క్రితం అంజలి తన తల్లిని కోల్పోయింది.అప్పటి నుంచి తండ్రి దినసరి కూలీగా పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.తన కూతురి పెళ్లి ఖర్చులు సైతం పెట్టలేని స్థితిలో వీరన్న ఉన్నాడనే విషయాన్ని తెలుసుకున్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ వెంటనే స్పందించి పెళ్లి అనంతరం జరిగే రిసెప్షన్ కు రూ.18 వేల విలువగల వంట సోమాగ్రిని బుధవారం అంజలి కుటుంబ సభ్యులకు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.కాగా నిరుపేద కుటుంబానికి చెందిన పెళ్లికూతురు ఇంట జరగనున్న నేటి విందుకు వంట సామాగ్రి అందజేసిన పవన్ కళ్యాణ్ ను తండావాసులు అభినందించారు.

# మాజీ మంత్రి పరామర్శ.



**కురవి,జులై 30 మేజర్ న్యూస్ (సూర్య):**
కురవి మండలకేంద్రానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీరాం జగన్నాదం,ఆదిలక్ష్మి దంపతులు స్వల్ప అనారోగ్య సమస్యలతో విశ్రాంతి తీసుకుంటుండగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ బుధవారం కురవి మండల కేంద్రములోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, క్షేమసమాచారం తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమం లో కార్యక్రమం లో బి అర్ ఎస్ నాయకులు బాదే నాగయ్య,బోడ శ్రీను,ఐలి నరహరి, గుగులోత్ నెహ్రు నాయక్ అల్లూరి కిషోర్ తదితరులు ఉన్నారు.

# తాహాసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అనిల్ కుమార్

**పెద్దవంగర, జులై 30, (సూర్య న్యూస్)**
రైతుల యొక్క భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో రైతులు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ రకాల రికార్డులను, పెండింగ్ లో ఉన్నటువంటి దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి తగు సలహాలను సూచనలను చేశారు. ప్రజలు వివిధ రకాల సమస్యలతో తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసిన వెంటనే వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని, భూభారతి చట్టంలో సాదా బైనమా, సర్వేనెంబర్ తప్పిదం, వ్యక్తుల పేర్ల మార్పిడి వంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మహేందర్, ఆర్ ఐ లష్కర్, రెవిన్యూ సిబ్బంది ఫర్వీన, స్వరూప, పాష, తదితరులు ఉన్నారు.



# కెనాల్ పూడికతీత పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**-సొంత నిధులతో క్లీనింగ్ పనులు,,**
**-రైతులకు ఎంతో ఉపయోగకరం,**
**రైతులు పసిడి సిరులు పండించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం,**
**-పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి,**



**పెద్దవంగర, జులై 30, (సూర్య న్యూస్)** రైతులకు మేలు జరగాలనే ఉద్దేశంతో కెనాల్ పూడికతీత పనులను సొంత డబ్బులతో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు. బుధవారం పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో తూర్పు చెరువు అలుగు నుండి చౌటకుంట వరకు ఉన్నటువంటి కాలువ పనులను పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు అలుగునీరు వృధాగా ఆకేరు వాగులో కలుస్తున్నందున ఆ నీళ్లను వృధా కాకుండా అలుగు నుండి చౌటుకుంటకు ఉన్నటువంటి కాలువను పూడిక తీసినట్లైతే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆలోచించి సొంత నిధులతో రైతుల శ్రేయస్సుకోసం పనులు చేయించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనునిత్యం రైతుల కోసం, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఆలోచిస్తున్నదని, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. అనంతరం గ్రామంలో కొత్తగా మంజూరైన 16 కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి సైదులు, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ లస్కర్, ఇరిగేషన్ డిఈ పూర్ణచందర్, ఏఈ రమ్య, పంచాయతీ కార్యదర్శి పరమేష్, వడ్డేకొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉపేందర్, నాయకులు శ్రీనివాస్, మల్లికార్జున చారి, వెంకన్న, రవి, మల్లేష్, యాకన్న, మాధవి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీలో భారీగా చేరికలు..

**-బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు.**



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 30.**
బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కు మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా సత్యనారాయణపురం గ్రామ సరిహద్దులో ఇల్లందు - మహబూబాబాద్ ప్రధాన రహదారి పై పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి మాజీ జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు పూలబోకేలు ఇచ్చి శాలవాలతో స్వాగతం పలికారు.రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్లో భాగంగా సత్యనాయాపురం గ్రామంలో పార్టీ చేరికలకు కొంత సమయం వెచ్చించినా,సమయాభావం వల్ల అధ్యక్షుడు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తన వాహనంలో షెడ్యూల్ ఆలస్యం కావడంతో అత్యవసరంగా వెళ్లవలసి వచ్చినట్లు,మరోసారి వీలు చూసుకొని బయ్యారం పర్యటనకు వస్తానని మాజీ జిల్లా అధ్యక్షునికి ఎలమంచిలి వెంకటేశ్వరరావుకు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో పార్టీలో చేరాలని అనుకున్న నాయకులకు,కొంతమందికి కొంత నిరాశ కలిగి అక్కడినుండి వెళ్ళిపోయారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు సమక్షంలో, బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు నాయకులు,మాజీ సర్పంచ్ లు ముఖ్య నేతలు,గంధంపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోత్ శ్రీనివాస్ నాయక్,వెంకట్రాంపురం మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు.బయ్యారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి, ఆధ్వర్యంలో ఇర్సులాపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి రేఖా ఉప్పలయ్య,బీరోని మడవ గ్రామం నుండి లూనావత్ శ్రీను,ఇతర గ్రామాల నుండి ధారావత్ వినోద్ తో పాటు పెద్ద ఎత్తున సుమారుగా 150 మంది కుటుంబాలు సంబందించిన కార్యకర్తలు బీజేపీ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దాసరి క్రాంతి కుమార్,వస్నం రామారావు, కుడియాల చంద్రయ్య,బిజ్జ కనకయ్య,ఆడపు జయ్ ప్రసాద్, నాద్దునురి మంగమ్మ, పోలేబోయిన నరేష్, బానోత్ రమేష్, డెరంగుల రాంబాబు, బొల్లి రామ్మూర్తి, సూర్నపాక విజయ,జెర్రిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**- దేశరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో**

**కమలాపూర్ జూలై 30 మేజర్ న్యూస్ సూర్య :-**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం ఎంపీడీవో గుండె బాబు పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ సకాలంలో ఇళ్ల నిర్మాణం జరిగేలా పంచాయతీ కార్యదర్శులు ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రిని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందించాలన్నారు. ప్రభుత్వం



నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు సామాగ్రిని అమ్మితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రతి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులతో ఎప్పటికప్పుడు విక్రయిస్తున్న సామాగ్రి ధరలను తెలుసుకోవాలని ఎక్కువ ధరకు అమ్మినట్లు తెలిస్తే వెంటనే ఆ వాహనాల నంబర్లను పోలీసులకు తెలియజేస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలుస్తున్నప్పుడు వివిధ సామాగ్రిలకు సంబంధించిన యాజమానులు సైతం అండగా నిలవాల్సిన సమయం ఇది అని అన్నారు. ఇండ్ల నిర్మాణ మేస్త్రీలు కూడా రోజు వారి కూలీ వీలైనంత తక్కువగా తీసుకోవాలని కోరారు.

## మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లు

**కమలాపూర్ జులై 30 మేజర్ న్యూస్ సూర్య :-**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో 6 వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి గాను దరఖాస్తులకు ఆహ్వాని స్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ అనిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు స్పాట్ అడ్మిషన్ లు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో

# కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే లక్ష్యం

## అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచాలి

## - టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**దేవరుప్పుల జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో బుధవారం స్థానిక నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించేందుకు వ్యూహ రచన చేయడమే. గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించేందుకు చేయవలసిన కార్యక్రమాలపై, మద్దతుదారుల సమీకరణపై, ప్రజలతో సంబంధాలను మెరుగుపరచడంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి ప్రజలు స్థానిక ఎన్నికల్లో మరో అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే లక్ష్యమని, నాయకత్వ నైపుణ్యాన్ని, ప్రజలతో మమేకమయ్యే విధానాన్ని ఉపయోగించి ప్రజల్లో విశ్వాసం పెంచాలన్నారు. మహిళలు ఎన్నికలలో కీలకపాత్ర పోషించాలి. మీ క్షేత్ర స్థాయి పని పార్టీ విజయానికి మూలసాధనం.



మహిళల సమస్యలను, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల మధ్య చైతన్యం తీసుకురావాలి. యువతే మార్పుకు నాంది. మీలోని ఎనర్జీని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేస్తే పార్టీ పునఃస్థాపన సాధ్యం. ప్రతి ఓటరుని వ్యక్తిగతంగా కలుసుకుని పార్టీ విధానాలను వివరించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు బలోపేతం చేయడం డోర్ టు డోర్ ప్రచారానికి కార్యాచరణ రూపకల్పన సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయడం మహిళా యువజన విభాగాలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం అవసరమైన రిసోర్సులు, నాయకత్వ మార్గదర్శనం అందించేందుకు పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, మండల స్థాయిలో కాంగ్రెస్ శక్తిని గణనీయంగా పెంచిందని కార్యకర్తలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ పోతిరెడ్డి లీనారెడ్డి బానోతు మహేందర్ గుగులోతు రాజేందర్ నరేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఒడపల్లి పుల్లయ్య వంగ దశరథ తోటకూరి వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ దౌపాటి నరసింహులు ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం జె పి గర్ల్స్ బిసి రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన డీఎంహెచ్ఓ డా. ఏ .అప్పయ్య

**ఆత్మకూరు, జూలై 30, మేజర్ న్యూస్ (సూర్య ):**




మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ అధీనంలోని పెద్దాపూర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (డి ఎం అండ్ హెచ్ ఓ) డా. ఎ.అప్పయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్బంగా విద్యార్థినులపై ఆర్ బి ఎస్ కే పరకాల బి టీమ్ నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. ముఖ్యంగా హీమోగ్లోబిన్ టెస్టులను గమనించి, విద్యార్థినుల్లో పోషకాహార లోపాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన ముందు జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. సంస్థలోని వంటగది, డార్మిటరీస్, టాయిలెట్స్ వంటి ప్రాంతాల్లో పరిశుభ్రతను తనిఖీ చేశారు. వంట పని చేస్తున్న సిబ్బందికి వైద్య పరీక్షలు చేయించి, వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడమే కాకుండా, పరిసరాల పరిశుభ్రతపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత, ఏ టి పి చంద్రకళ, డి డబ్ల్యు కవితారాణి, హెచ్ ఎస్ అస్మా, ఆర్.బి.ఎస్.కె వైద్య బృందానికి చెందిన డా. రవీందర్, డా. సంధ్యారాణి (మెడికల్ ఆఫీసర్స్), బోస్ బాబు (ఫార్మసిస్ట్), ఏ ఎన్ ఎం కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్శన విద్యార్థినుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పాఠశాల యాజమాన్యాన్ని మరింత జాగ్రత్తలు తీసుకోవాలన్న సందేశాన్ని నూరిపోసింది.

# గుండె నిండా గులాబీ దళపతి.




**కురవి జూలై 29, మేజర్ న్యూస్ (సూర్య):**

కురవి మండలం కంచర్ల గూడెం తండాలో బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు బానోత్ రమేష్ బుధవారం తన వ్యవసాయ పొలం లో వరి నారుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు రాసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. తమ గుండెల నిండా గులాబీ దళపతి కె సీ ఆర్ పై అభిమానం నిండి ఉందని చాటిచెప్పాడు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**నర్సంపేట జులై 30మెజర్ (న్యూస్ )సూర్య**

చెన్నారావుపేట మండలం జోజిపేట గ్రామ మాజీ సర్పంచ్ అంద్ర బాలజోజీ వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు చేసుకోవాలి



**నర్సంపేటజులై30మేజర్ (న్యూస్ )సూర్య**

నర్సంపేట ఆర్డీవో ఆఫీస్ లో ఆల్ పొలిటికల్ పార్టీ ల మీటింగ్ ఏర్పాటు చేసినా ఆర్ డి ఓ ఉమారాణి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కరప్షన్స్ ఉంటే అంటే ట్రాన్స్ఫర్స్ కానీ తేడాలు కానీ ఒక ఏరియా నుంచి ఇంకో ఏరియాకు ట్రాన్స్ఫర్ లేదా వేరే దగ్గర వారి ఓటు వెళ్లిపోయిన వారు అందరూ సరిచూసుకోవాలి తెలియని వారికి తెలుపాలి ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ పి బుర్రి సాగర్ జీరో సెవెన్ టిఆర్ఎస్ నామాల సత్యనారాయణ కాంగ్రెస్ బిజెపి వైఎస్ఆర్సిపి సిపిఎం సిపిఐ బి ఆర్ పి మొదలగు ఆల్ పొలిటికల్ పార్టీ పాల్గొన్నాయి.

## దేవరుప్పుల కేజీబీవీలో ఇంటర్‌కు స్పాట్ అడ్మిషన్లు

**దేవరుప్పుల జూలై 30 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా బైపీసీ, ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం సీట్లు కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని గురువారం స్పెషల్ ఆఫీసర్ పి. సుకన్య ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీ కళాశాలలో అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు ఆగస్టు 3వ తేదీ వరకు కొనసాగుతున్నాయని కేజీబీవీ కళాశాలలో నేరుగా సంప్రదించి స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని, విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఇంటర్ ప్రవేశం పొందే విద్యార్థులు వారి విద్యార్హత ధృవీకరణ పత్రాలతో పాటు ఆధార్, ఇతర ధృవీకరణ పత్రాలు తీసుకురావాలని మరిన్ని వివరాలకు 8106916027 గల ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరని స్పెషల్ ఆఫీసర్ సూచించారు.

బయ్యారంలో పురాతన మహాదేవుని ఆలయంలో

# గుప్త నిధుల తవ్వకాల కల కలం...!





**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 30.**
బయ్యారం మండల పరిధిలో పురాతన రెండు మహాదేవుని ఆలయాలు ఉన్నాయి.ఒక ఆలయం వెనుక ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులు,గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు,ఆలస్యంగా వెలుగులోకి వచ్చి కలకలం రేపుతుంది.స్థానికులు,రైతులు తెలిపిన వివరాల ప్రకారం బయ్యారం మండల కేంద్రంలో మహాదేవుని ఆలయ ప్రాంతం, హిందూ స్మశాన వాటిక ఉన్న ప్రదేశం దగ్గర అటువైపు రాత్రి సమయంలో ఎవరు రారని గమనించిన,కొంతమంది గుప్త నిధుల వేటగాళ్లు మొక్క జొన్న చేనులో నుండి రోడ్డు పక్కన ఉన్న మహాదేవుని ఆలయంలో గుప్తనిధుల కోసం,గత మూడు రోజుల క్రితం తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు తెలిపారు.ఆలయం పక్కన రైతులు అక్కడ పరిస్థితిని గమనించి,గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయ్యడంతో గుప్తనిధుల విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

ఆలయ వెనక భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు చేపట్టినట్టు తెలుస్తుంది. గుప్తనిధుల కోసం చేపట్టిన తవ్వకాలు అసంపూర్తిగా జరిగినట్లు స్థానికులు గుర్తించారు.దుండగులు వెంట తెచ్చిన జెసిబి వాహనంతో ఆలయ వెనక భాగంలో తవ్వకాలు చేసి,పెద్ద బండ రాళ్లు తీయడం సాధ్యం కాక మధ్యలోనే,తవ్వకాలు వదిలేసి వెళ్లిపోయినట్లు రైతులు ,గ్రామస్తుల నుండి ఆరోపణలు వెలువడుతున్నాయి.గుప్త నిధులు తవ్వకాలు జరిపి వెళ్లే క్రమంలో స్మశాన వాటికలో స్నానాల కోసం ఉపయోగించే బోర్ వెల్ ను జెసిబి ధ్వంసం చేసినట్టు స్థానికులు ద్వారా తెలుస్తుంది.ఇల్లందు మహబూబాబాద్ హైవే పై ఉన్న సీసీ టీవీ ఫుటేజ్ ను పరిశీలిస్తే దుండగులు ఉపయోగించిన జేసీబీ ఎక్కడిది అనే విషయం తెలుస్తుందని స్థానికుల మాట.గుప్త నిధులు తవ్వకాలు జరిపిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పలువురు వేడుకుంటున్నారు.

మానుకోట జిల్లా ఫోటోగ్రఫీ సంఘంలో

# 14 లక్షల నిధులు గోల్ మాల్



**మరిపెడ, జులై 30,మేజర్ న్యూస్ (సూర్య):**
మానుకోట జిల్లా ఫోటోగ్రఫీ సంఘం లో 14 లక్షల నిధులు గోల్ మాల్ అయ్యాయని మరిపెడ మండల ఫోటోగ్రాఫర్ సంఘం అధ్యక్షులు జాటోతు నరేష్ ఆరోపించారు.మరిపెడ మండల ఫోటోగ్రాఫర్ సంఘం కార్యవర్గ సమావేశం ఎంపిడిఓ ఆఫిస్ ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రఫీ సంఘం నూతన కమిటీ ని ఇటీవల ఎన్నుకున్నారు. పాత కమిటీ నుండి నూతన కమిటీ కి బాధ్యత లుఇచ్చే క్రమంలో జిల్లా లోని నిధుల అవకతవక లు బయటపడ్డాయి మానుకోట జిల్లా సంఘం లో శాశ్వత సభ్యత్వ డబ్బులు మొత్తం 20 లక్షల నిధి ఉండగా పాత కమిటీ అధ్యక్షుడు ముందస్తు ప్రణాళిక లేకుండా కార్యవర్గ సమావేశం లో లావాదేవీలు చర్చించకుండ సొంత నిర్ణయంతో పి ఎస్ టి లు తమ సొంత కార్యక్రమాలకు వాడుకొని 14 లక్ష ల రూపాయలు కాజేశారన్నారు.ఈ విషయం పై జిల్లా సంఘానికి ఫిర్యాదు చేశామని,మరిపెడ నుండి 40 మంది ఇందులో శాశ్వత సభ్యులు ఉండగా వారి డబ్బులను ఎట్టి పరిస్థితుల్లో వృధా కానివ్వకుండా కాపాడుతామని ప్రకటించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి బోడపట్ల లింగన్న, ఉపాధ్యక్షులు హెచ్ డి రవి, మాజీ అధ్యక్షులు బాదావత్ భద్రు, జిల్లా శాశ్వత సభ్యులు రాజు,నరేందర్,సురేష్,సంపత్, మధు గణేష్,సుమన్,ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు

**వరంగల్, జూలై 30, మేజర్ న్యూస్ సూర్య**

**న్యూరో, కిడ్నీ, హృదయ సంబంధిత చికిత్సలు ఉచితంగా క్యాష్ లెస్ సేవలు**

రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా మెడికవర్ హాస్పిటల్, వరంగల్ వేదికగా అనేక ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. న్యూరో సర్జరీ, న్యూరాలజీ, కార్డియాలజీ, సీటీవీఎస్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ, సర్జికల్ ఆంకాలజీ తదితర విభాగాలలో ఆరోగ్యశ్రీ ద్వారా క్యాష్లెస్ వైద్యం అందిస్తున్నారు. హాస్పిటల్‌లో అనుభవజ్ఞులైన వైద్య బృందం సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. డా.టి. సంజయ్ న్యూరో సర్జన్, డా. ప్రియాంక న్యూరాలజిస్ట్, డా. షఫీ కార్డియాలజిస్ట్, డా. శ్రవణ్ కుమార్ రాంపల్లి కార్డియాలజిస్ట్, డా. లక్ష్మణ్ బరుపతి యూరాలజిస్ట్, డా. రవికిరణ్ కార్డియోథొరాసిక్ వాస్కులర్ సర్జన్, డా. శ్రవణ్ కుమార్ జోగు నెఫ్రాలజిస్ట్ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇవి కాకుండా మెడికల్ ఆంకాలజీ, జెనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్ వంటి విభాగాల్లోనూ మెరుగైన సేవలు అందుబాటులో ఉన్నాయి. అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఇవన్నీ ఒకేచోట అందుబాటులో ఉంటుంది. ఈ సేవలను అవసరమైన వారు ఆరోగ్యశ్రీ ద్వారా వినియోగించుకోవాలని మెడికవర్ హాస్పిటల్ వర్గాలు తెలిపారు.

## రామచంద్రరావుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాష్



**నెల్లికుదురు జూలై 30 మేజర్ న్యూస్(సూర్య)**
తెలంగాణ రాష్ట్రబిజెపి పార్టీ అధ్యక్షులు ఏను రామచంద్రరావు మహబూబాబాద్ జిల్లాకి రావడంతో మండల కేంద్రానికి చెందిన టౌన్ బీజేవైఎం సభ్యుడు ప్రకాష్ బుధవారం ఘనంగా స్వాగతంపలికి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సన్మానించారు.అనంతరం మండల అభివృద్ధి గురించి చర్చించినట్లు తెలిపారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు



**పర్వతగిరి (జూలై 30 )సూర్య న్యూస్**
పర్వతగిరి మండలం పరిధి లోని ఏబీ తండా శివారు బోటికాడి తండాలో ఎర్తింగ్ సమస్యతో స్విచ్ వేయకుండానే విద్యుత్ ఉపకరణాలు పని చేస్తున్నాయని స్థానికు తండా వాసులు డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి ఫిర్యాదు చేయగా వారు వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి తక్షణమే సమస్య పరిష్కరించాలని వారికి సూచనలు అందించారు. వెంటనే అధికారులు తమ సిబ్బందితో నూతనంగా ఎర్తింగ్ ఏర్పాటుచేసి చిన్న చిన్న రిపేర్లు చేసి సమస్యను లేకుండా పరిష్కారం చేయడం జరిగింది.సమస్య తెలియజేయగానే వెంటనే స్పందించి పరిష్కారం చేయించినందుకు ఎమ్మెల్యే నాగరాజు కి విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బంది కి తండావాసులు, నాయకులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.